




## ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు

# ఆర్థిక సహాయం

### జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14.** బుధవారం లింగంపేట్ మండలం ముస్తాపూర్ గ్రామంలో జూకంటి అనిత కు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూజ నిర్వహించి, మార్కవట్ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద వర్గాల వారికి ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. తన భర్త మరణించాడని, తన ఇద్దరు ఆడ పిల్లలతో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నానని, ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి సహకారంతో ఇంటి నిర్మాణం చేసుకుంటానని తెలిపారు. లబ్ధిదారురాలికి మంజూరు ఉత్తర్వులు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం కోమటి పల్లీ గ్రామంలో పాక్స్ ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన వరి ధాన్యం తూకం వేసి సంచుల్లో నింపడం జరిగిందని, లారీల ద్వారా ఆయా రైస్ మిల్లులకు తరలించాలి ఉందని కేంద్రం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల ..మిగతా 2లో



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు

# అన్నదమ్ములు మృతి

ఆర్మూర్, మే 14 ఆర్ సి(ప్రజాజ్యోతి) ఆర్మూర్ మండలం చేపూర్ సాయిబాబా గుడి దగ్గర ప్రమాదం చోటు చేసుకుంది ఆర్మూర్ దోబీ ఘాట్ కు చెందిన అన్నదమ్ములు నాగార్జున 22, నరేంద్ర,20, ఇద్దరు కలిసి మెట్పల్లి నుండి ఆర్మూర్ కువస్తుండగా మార్గ మధ్యలో చేపూర్ గ్రామ శివారులో అతి వేగంతో వచ్చి ఆర్మూర్ నుండి మెట్పల్లి వెళ్తున్న డీసీఎం వ్యాను ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఆర్మూర్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.శవాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టిన ఆర్మూర్ టౌన్ సీఐ సత్య నారాయణ. ..మిగతా 2లో

## బిచ్కుంద పోలీస్ స్టేషన్లో

# ఏసీబీ తనిఖీలు

### వివరాలు వెల్లడించిన అధికారులు




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14. బిచ్కుంద పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు ఇసుక అక్రమ రవాణా కేసులో వాహనాలను వదిలేసే విషయంలో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు రావడంతో తనిఖీలు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసులు నమోదు చేసినా. వదిలేసే ..మిగతా 3లో



## రాష్ట్రస్థాయి క్రీడలకు ప్రభుత్వ పాఠశాల

# విద్యార్థులు ఎంపిక

**రెంజల్, 14(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని తాడ్ బిలోలి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు యంగ్ ఇండియా చాంపి యన్స్ 2025 తెలంగాణ క్రీడ అధికార సంస్థ తెలంగాణ నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామ లో 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించే సబ్ జూనియర్ నెట్ బాల్ క్రీడలకు నాయన శ్రీ, బి అక్షయ, శృతి, వై అమర్, టి మహేష్ ఎంపికయ్యారని తాడ్ బిలోలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు రేఖ, ఉపాధ్యాయు సిబ్బంది గ్రామ పెద్దలు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# విద్యాదాత సహకారంతో విద్యలో క్రీడలో దూసుకుపోతున్న విద్యార్థిని

**బిబిపేట మండలం ప్రజా జ్యోతి మే 14**
కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన మంగలి అఖిల అదే గ్రామానికి చెందిన విద్యాదాత ప్రముఖ వ్యాపారవేత్త సుభాష్ రెడ్డి సహకారంతో విద్యలోనూ క్రీడల్లోనూ రాణిస్తూ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అఖిల తండ్రి మంగలి నరసింహులు తల్లి శ్రీలత లు తమ కులవృత్తిని బీడీలు చేసుకుంటూ కూతేరని చదివిస్తున్న క్రమంలో వారికి ఆర్థిక భారం కలగడంతో అదే గ్రామానికి చెందిన పదిమందికి మంచి చేయాలనే ఆలోచన కలిగిన సుభాష్ రెడ్డి నీ సంప్రదించడంతో ఆయన తన సొంత ఖర్చులతో చదువుకు ఇటు క్రీడల్లో పాల్గొనేందుకు సైతం ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రస్తుతం మంగలి అఖిల హైదరాబాద్ బేగంపేటలోని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో బీఎస్సీ ఎం ఎస్ డి ఎస్ చివరి సంవత్సరం చదువుకుంటుంది. దీంతోపాటు క్రీడలు కబడ్డీ టంగ్ ఆఫ్ వార్ టెన్నికాయిట్ తదితర క్రీడల్లో చురుకుగా పాల్గొంటూ ఎన్నో ప్రశంస పత్రాలను మెడల్స్ ని ఆమె సొంతం చేసుకుంది. ఈ మధ్య పంజాబ్లో జరిగిన లాంబ్రిన్ టెక్ స్కిల్స్ యూనివర్సిటీ పంజాబ్లో తగాఫ్ వార్ నేషనల్ ,9 లో తన ప్రతిబని చాటి గోల్డ్ మెడల్ సాధించినట్లు గ్రామస్తులు తెలిపారు. జనగామ గ్రామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ బీబీపేట మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కప్పిర రవీందర్ రెడ్డిలు అఖిలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న సుభాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ అఖిల చదువులో క్రీడల్లో జాతీయస్థాయిలో పాల్గొనాలని కోరుకుంటున్నామన్నారు





ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు

## ఆర్థిక సహాయం

అధికారి మల్లికార్జున్ బాబు, ఉన్నారు. అనంతరం పోతాయిపల్లి లోని సర్వే నెంబర్ 899 గల భూమిని కలెక్టర్ పరిశీలించారు. అలాగే పోతాయిపల్లి, లింగంపేట్ లలో భూ భారతి కి సంబంధించిన డెస్క్ వర్క్ లను కలెక్టర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్ రావు మతిభ్రమించి మాట్లాడకు

**జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**



**రామారెడ్డి మే 14 (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి హరీష్ రావు మతిభ్రమించి మాట్లాడవద్దని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని బుధవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. ఎమ్మెల్సీ కవిత సీఎం సీటు కోసం కొట్లాడితే, కేటీఆర్ పార్టీ పగ్గాలు చేపట్టడంతో, మతి స్థిమితం చెంది నోటికొచ్చినట్టు మాట్లాడటం హరీష్ రావుకు తగదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవిని అనుభవించి,కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు నీకు లేదని పేర్కొన్నారు. వీరి ముగ్గురి నాటకాలతో బి ఆర్ ఎస్ శ్రేణులు అయోమయానికి గురి అవుతున్నారని, త్వరలో బి ఆర్ ఎస్ దుకాణం మూతపడుతుందని, ఆరిపోయే దీపాన్ని పట్టుకొని ప్రగడబాలు పలకవద్దని హరీష్ రావుకు హితవు పలికారు.



## గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**మాచారెడ్డి ప్రజా జ్యోతి మే 14** బుధవారం గజ్జనాయక్ నాయక్ తండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మార్కింగ్ ముగ్గు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామ సెక్రెటరీ, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.





## అల్లాపూర్‌లో అఖండ హరినామ సప్తాహ ... సమాప్తం

**ప్రజాజ్యోతి జుక్కల్ ప్రతినిది మే 14** పిట్లం మండలంలోని ఆల్లాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయ మందిరం ఆవరణలో నిర్వహించిన అఖండారి నామ సప్తహ బుదువారం కాలకీర్తనతో ముగిసింది.అఖండ హరినామ సప్తాహ బుధవారం ఉదయం బాజా భజంత్రీలతో మహిళలు నిండు కలుషాలతో వెంట రాగా విట్టలేశని పల్లకి సేవ శోభ యాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అడుగడుగున భక్తులు పల్లకి సేవకు భక్తి ప్రవక్తులతో నిండుకడువ నీళు ్ళ,పసుపు,కుంకుమ అగరవత్తులు,టెంకాయలు,మంగళ హారతులతో పూజలు చేశారు.అనంతరం శ్యామ్ సుందర్ స్వామి కాలకీర్తన చేశారు.ప్రతి ఒక్కరు దైవచింతనతో ఉండాలని, దేవుని ఆదరించాలని అన్నారు. ఆధ్యాత్మిక గ్రంథాలను చదవాలని, భగవంతునికి మనిషి పరిపూర్ణం కావాలంటే దైవచింతనలో ఉంటూ, ధర్మం పాటించాలన్నారు. భగవంతుని నామస్మరణ చేస్తూ సన్మార్గంలో నడవాలని సూచించారు.ఆధ్యాత్మిక బోధనలు చెయాలి అన్నారు. భగవంతుడు ఆర్భాటాలకు మోక్షం ఇవ్వడానీ భక్తి సమయంతో పూజలు చెయాలి అన్నారు.ధర్మం గురించి తెలుసుకొని మానవ మనుగడ సాగించాలని తెలిపారు.కీర్తన ముగిసిన తరువాత కాలకీర్తన ప్రసాదాన్ని ధనిక, పేద,మహిళలు,పురుషులు అని భేదభావంలు లేకుండా ఒకరికొకరు ఇచ్చుకొని పాదాభివందనాలు చేసుకున్నారు.అఖండ హరినామ సప్తాహ నిర్వాహకులు కీర్తన కారులు,గాయకులు,తబలా మాస్టర్ లు,సంగీత వాయిద్యకారులు,భజన మండలి సభ్యులకు సత్కరించి కానుకలు అందించారు.ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు,భక్తులు,భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.అనంతరం అందరికీ అన్న ప్రసాదం అందించారు.



## కోదండరాంకు స్వాగతం పలికే సన్మానించిన టీజేఎస్ నాయకులు

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 14:** జిల్లా కేంద్రంకు టీజెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రోఫెసర్ కోదండరాం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద టీజెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా: నిజ్జన రమేష్ స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ అయ్యాక జిల్లా కేంద్రం మొదటి సారీ వచ్చిన సందర్భంగా టీజెస్ పార్టీ నాయకులు, జేఏసీ నాయకులు, ప్రజా సంఘాలు కలిసి శాలువతో ఎమ్మెల్సీ కోదండరాం ను సన్మానించారు. అనంతరం కామారెడ్డి జిల్లా టీజెఎస్ పార్టీ అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్, కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ఆయన హాజరై ఆశీర్వదించరూ. టీపీటీఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు టీచర్ రమణ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక నివాసం లో పరామర్శించరూ.అనంతరం జిల్లా జేఏసీ నాయకులు అడ్వకెట్ జగనాథం ఇంటికి వెళ్లి ఆయనను ఆత్మీయంగా పలకరించారు. ఆయనతోపాటు బహుజన ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు క్యాతం సిద్దిరాములు, టీజెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అడ్వకెట్ రజిని కాంత్, పూల్ సింగ్, నీల నాగరాజు తదితరులు ఉన్నారు.

## బైక్ నుంచి కిందపడి ఒకరి మృతి

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 14**



జుక్కల్ మండలంలోని పడంపల్లి చౌరస్తా శివారులో పాతర్ల రాములు బైక్ నుంచి కిందపడి బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ భువనేశ్వర్ తెలిపారు.
మహారాష్ట్రలోని మర్కల్ వద్ద ఉన్న ఈరన్న గుడికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. మృతుడు బాన్సువాడకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలే స్థానిక సంస్థల కుర్చీల్లో కూర్చోవాలి

### ఇందుకు పార్టీ శ్రేణులు కష్టపడాలి
### పీసీసీ అబ్జార్వార్ వేణుగోపాల్



**ఎల్లారెడ్డి మే 14 ( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ కార్యకర్తలే స్థానిక సంస్థల కుర్చీల్లో కూర్చోవాలని, అందుకోసం పార్టీ శ్రేణులు కష్టపడాలని పీసీసీ అబ్జార్వర్ వేణు గోపాల్ సూచించారు. త్వరలో జగనున్న స్థానిక సంస్థ ల ఎన్నికలను కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్నారు. ప్రజా ఆమోదంతో పాటు పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలనే అభ్యర్థులుగా ఎంపిక చేసి ఎన్నికల్లో నిలబెడతామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో భాగంగా బుధవారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజవర్గస్థాయి సమావేశాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో గ్యారెంటీలు ఎన్నికల హామీలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా ఏ విధంగా తీసుకెళ్లాలి అనే అంశలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతి కార్యకర్త దృష్టి పెట్టాలని నియోజకవర్గంలో అన్ని స్థానాలు గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయలేని పేర్కొన్నారు. అభివృద్ధి గత 15 నెలలు ఎన్నడు నియోజకవర్గంలో ఎన్నడు లేని నిధులు మంజూరు చేసి సిసి రోడ్లు నీటి సమస్యలు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ జడ్పిటిసిలు పిఏసిఎస్ చైర్మన్ డైరెక్టర్లు మాజీ ఎంపీపీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి అయ్యప్ప స్వామి ఆలయంలో దొంగతనం

### నిందితునికి 16 నెలల జైలు శిక్ష విధింపు
### నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14.** గత సంవత్సరం 04.02.2024 న ఒంటరి కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డి గ్రామం, మండలం ఎల్లారెడ్డి లోని అయ్యప్ప స్వామి ఆలయం లో గల గర్భగుడి హుండీ యొక్క తాళం పగలగొట్టి అందులో నుంచి డబ్బులు గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని ఎల్లారెడ్డి పిఎస్ నందు పిటిషన్ ఇవ్వగా ఎల్లారెడ్డి పోలీస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించరూ.పరిశోధనలో భాగంగా అయ్యప్ప స్వామి టెంపుల్ పూజారిని, గ్రామస్తులను విచారించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆలయములో, చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కేమరాలను పరిశీలించగ వచ్చిన ఆధారాల ద్వారా, పాత నేరస్తుల కదలికల ద్వారా జంగ ( జంగం ) నర్సింలు (20) పోసానిపల్లి గ్రామస్తుడిని నేరస్థునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయములో నేరస్తుడిపై కోర్టు యందు అభియోగ పత్రం సమర్పించారు. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని ఎల్లారెడ్డి కోర్టు న్యాయమూర్తి యం. సుష్మ ని%శీ%దితునికి 16 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినదనీ జిల్లా ఎస్పీ ప్రకటనలో తెలిపారు. ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన ఎల్లారెడ్డి ఎస్సై మహేష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాజయ్య, ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి,సి డి ఓ బి నరేందర్ లను అభినందించడం జరిగింది అన్నారు.



## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు గృహప్రవేశ ఆహ్వానం

**సదాశివ నగర్ ప్రజా జ్యోతి మే 14** సదాశివనగర్ భూంపల్లి గ్రామంలో నూతన గృహ ప్రవేశానికి రావాలని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆహ్వాన పత్రిక అందజేసిన టిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఈదులయ రమేష్ , అనంతరం సదాశివనగర్ రామారెడ్డి మండలాల్లో పలు సమస్యలను సదాశివ నగర్ మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ దృష్టికి తీసుకువచ్చారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో కలిసిన మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు టీఆర్ఎస్ నాయకుడు గైని రమేష్ మండలంలోని పలు సమస్యల అంశాలపై చర్చించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని బీడు భూములకు సాగునీరు అందించే 22 ప్యాకేజీ పనులు చేపట్టే విధంగా కేటీఆర్ హరీష్ రావు దృష్టికి తెచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా చేయాలని కోరారు. వెంటనే మాజీ ఎమ్మెల్యే స్పందిస్తూ రైతుల కోసం తప్పకుండా సమస్యను బారాస సీనియర్ నాయకుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు .అలాగే నియోజకవర్గ సమస్యలు ఇకపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ కార్యకర్తలను జాగృతం చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఒక కార్యకర్త రమేష్ నూతన గృహప్రవేశం సంబంధించిన కార్డును కూడా మాజీ ఎమ్మెల్యే అందజేశారు.

## సమ్మర్ క్యాంప్ క్రీడాకారులకు ఫుట్బాల్ అందజేత



**రామారెడ్డి మే 14 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో వేసవి సెలవుల లో భాగంగా గ్రామంలోని క్రీడాకారులకు పిఈటి బాలరాజు సమ్మర్ క్యాంప్ కోచ్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రామారెడ్డి గ్రామం లో గల క్రీడాకారులకు ఫుట్బాల్ మ్యాచ్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా వారికి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అడిగిన శ్రీనివాస్ ఫుట్బాల్ ను క్రీడాకారులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా మాజీ సర్పంచ్ సంజీవ్,మాజీ ఎంపీటీసీ నామాల యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండ బోయిన సిద్ధరాములు వారికి ఫుట్బాల్లు ఇవ్వడం జరిగింది. కావున వారు ఈ యొక్క సమ్మర్ ఫుట్బాల్ కోచ్ క్యాంపును సద్వినియోగం చేసుకొని రామారెడ్డి గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఫిజికల్ డైరెక్టర్ బాల్ రాజు ని మరియు విద్యార్థులకు తెలిపారు. రామారెడ్డికి ఫుట్బాల్ లో రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నవి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామారెడ్డి గ్రామం తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ సంజీవ్ ,మాజీ ఎంపిటిసి నామాల యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధ రాములు, గుర్జ కుంట స్వామి, ల్యాబ్ గణేష్, పట్టేండ్ల నరేష్ రెడ్డి, తదితరులు ఇందులో పాల్గొన్నారు.

## బిచ్కుంద పోలీస్ స్టేషన్లో ఏసీబీ తనిఖీలు

మొదటి పేజీ తరువాయి...

విషయంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు గుర్తించామన్నారు. స్టేషన్ ఆవరణలో పది ఇసుక ట్రాక్టర్లను గుర్తించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పలు అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించామని చెప్పారు. తదుపరి చర్యల నిమిత్తం ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఇది ట్రాప్ కేసు కాదని.. ఆకస్మిక తనిఖీలు మాత్రమేనని వివరించారు. ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సోదాలు చేశామన్నారు. పలు ఆధారాలు లభించాయని.. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.




## కళాకారుల సేవలను గుర్తించి శాలువులతో సన్మానించిన కలెక్టర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14.** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ ఆట పాటల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాలను ప్రజలకు ఆట పాటల ద్వారా గత నెలలో దాదాపు 15 రోజుల పాటు తెలియజేయడం జరిగిందని, కళాకారుల సేవలు సంతృప్తిగా ఉన్నాయని కలెక్టర్ అన్నారు. కళాకారులు చేసిన సేవలను గుర్తించి బుధవారం తన ఛాంబర్ లో శాలువలతో సత్కరించారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాల్గొన్నారు.



## పుట్టు పంచలు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు

**సదాశివనగర్ ప్రజా జ్యోతి మే 14** సదాశివనగర్ మండల వి ఆర్ ఏ సంఘం మాజీ అధ్యక్షుడు సంజీవ్ కుమార్తె కుమారుల పుట్టు పంచలు పుట్టు ఓ లే వేడుకల్లో బారాస నాయకులు పాల్గొన్నారు . వేడుకల్లో పాల్గొన్న స్థానిక మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల ఎస్సీ విభాగం నాయకుడు నరసాపురం లింగం సూర్య ప్రకాష్ గైని రాజు శ్రీనివాస్ గైని లక్ష్మణ్ ముగ్గం లింగం తదితరులు పాల్గొన్నారు



## వివాహ వేడుకల్లో పాల్గొన్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 14**

మద్నూర్ మండలంలోని బుధవారం పెద్ద ఎక్రారా గ్రామానికి చెందిన నీలావర్ విఠల్ కూతురి వివాహ వేడుక మద్నూర్ మండలంలోని మైథిలి ఫంక్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్యే షిండే నూతన వధు వరులను ఆశీర్వదించిచారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బన్సీ పటేల్, యువ నాయకుడు వాలంకే రాకేష్, అవర్ రాజు, తులసి రామ్, మద్నూర్ మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉండాలి

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు

ప్రతి ఒక్కరికి సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. బుధవారం పిట్లం మండలంలోని గౌరారం తండాలో భవానిమాత, సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ ఆలయ 3వ వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ ఉత్సవాల్లో మహారాష్ట్ర ఎమ్మెల్సీ బాబూసింగ్ మహారాజ్, భక్తులు పాల్గొన్నారు.అనంతరం జుక్కల్ మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చెక్కులను ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు కలెక్టర్ ఆధ్వర్యంలో

# ముగ్గు పోయడం కార్యక్రమం

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 14: కామారెడ్డి అడ్లూర్ గ్రామంలో బుధవారం రోజు నూతనంగా ఇందిరమ్మ ఇళ్లకి జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్క లబ్ధిదారులు ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని అన్నారు. బేస్మెంట్ లెవెల్ కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ లెవెల్ గోడలు రాగానే మరో లక్ష రూపాయలు, స్లాబ్ వేసిన తర్వాత రెండు లక్షలు, అలాగే ప్లాస్టింగ్, పెయింటింగ్, వాషింగ్ రూమ్స్ కాగానే మరో లక్ష రూపాయలు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు 27 మంజూరయ్యాయి. ఈ కార్యక్రమాన్ని లబ్ధిదారులు, అధికారులు, ప్రజలు అందరూ కలిసి పండగ వాతావరణంలా భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడి విజయ్ పాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ అశోక్, ఇందిరమ్మ ఇళ్ల కన్వీనర్ రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లూరి భూమయ్య, మాజీ కౌన్సిలర్ గడ్డం మీద రాణి మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే. సంతోష్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కోమటిపల్లి రాజు, జగ్గయ్య ఈశ్వర్, ముదాం నర్సింలు, కుంభాల గంగరాజు, ఇందిరమ్మ ఇళ్ల కన్వీనర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని శవం లభ్యం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14.** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లింగుపల్లి గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు దోమకొండ ఎస్సై స్రవంతి తెలిపారు. బుధవారం లింగుపల్లి దోమకొండ మధ్యలో శివారులో ఒక గుర్తు తెలియని మృతదేహం వయసు 32 నుండి 40 సంవత్సరాల లోపు పురుషుడు శవం లభ్యమైనట్లు తెలిపారు. మృతుడిపై బ్లూ కలర్ శాలువా ఉన్నట్లు తెలిపారు. మృతుడు ఎవరు? ఎలా మరణించాడు? అనే కోణంతో పాటు మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి వివరాలు తెలుసుకొని వెల్లడిస్తామని ఆమె తెలిపారు. ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తిస్తే దోమకొండ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఫోన్ నెంబర్ 8712 686156, 8712 6861 53 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరనీ ఆమె తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భూలక్ష్మి మాత పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్టాపన

బీబీపేట మండల్ ఉప్పరపల్లి గ్రామంలో మూడవరోజు బుధవారం ఉదయం 9 గంటల 14 నిమిషాలకు అనురాధ నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ సుముహూర్తంన వేద పండితులచే యంత్ర ప్రతిష్ట విగ్రహస్థాపన, ప్రాణ ప్రతిష్ట, నేత్రోల్మలను, దృక్బలి, అష్ట దిక్పాలక బలి,, గ్రామ బలి, పూర్ణాహుతి చేయడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# దళిత రత్న అవార్డు గ్రహీత మద్దెల భాగయ్యను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**సదాశివ నగర్ (ప్రజాజ్యోతి) మే 14** సదాశివనగర్ మండలంలోని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ ,అండ్,బి,గెస్ట్ హౌస్లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో దళితరత్న అవార్డు గ్రహీత మద్దెల భాగయ్య ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆకుల బాబు,అంబేద్కర్ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్తోల్ల గంగారం, మాట్లాడుతూ అంబేద్కర్ సంఘంలో క్రియాశీలగా పనిచేస్తూ సదాశివనగర్ మండలంలో అంబేద్కర్, పూలే భావజాలం ప్రచారం చేస్తూ, ఈమధ్య కాలంలోనే సదాశినగర్లో మహనీయుల యొక్క విగ్రహాలను ప్రతిష్టాపనకు ఎంతో కృషి చేసినటువంటి మద్దెల బాలయ్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డుతో సత్కరించడం జరిగిందని, అవార్డుతో పాటుగా పారితోషకం కూడా ఇవ్వాలని, మద్దెల బాగయ్య ఇంకా అనేక అవార్డులు పొందాలని అంబేద్కర్ సంఘం తరపున భాగయ్యను అభినందిస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గైని రాజు, సాంబశివరావు, ఎస్సీ ఎస్టీ టీచర్స్ యూనియన్ నాయకులు యాదయ్య గౌతమ్ గ్యార బాబయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు రాజు పాల్గొన్నారు.